# లైబిరియా రిపబ్లిక్ రాష్ట్రపతి భారత్ పర్యటన

సెప్టెంబర్ 6, 2013

1. భారత రాష్ట్రపతి ఆహ్వానం మేరకు లైబీరియా రిపబ్లిక్ రాష్ట్రపతి శ్రీమతి ఎలెన్ జాన్సన్ సిర్లెయాఫ్ సెప్టెంబర్ 9 నుండి 13, 2013 భారత్ లో అధికారిక పర్యటన చేయనున్నారు. రాష్ట్రపతి తో పాటు వస్తున్న ఉన్నత స్థాయి డెలిగేషన్ లో విదేశీ, ఆర్థిక, అగ్రికల్చర్, కామర్స్ మరియు పరిశ్రమలు, సాంస్కృతిక మరియు పర్యటన, భూమి, గనులు మరియు ఎనర్జి మరియు సర్వతోముఖ అభివృద్ధి మంత్రులతో పాటు, సీనియర్ ప్రభుత్వాధికారులు ఇంకా ట్రేడ్ అసోసియేషన్ ప్రతినిధులు వున్నారు.

2. సెప్టెంబర్ 11, 2013 న లైబీరియా రాష్ట్రపతి కి రాష్ట్రపతి భవన్ లో సాదరంగా స్వాగతిస్తారు. భారత రాష్ట్రపతి ఆమెని స్వాగతించి ఆమె గౌరవార్థం విందు ఇస్తారు. భారత ప్రధాన మంత్రితో ఆమె పరస్పర ఆసక్తి కారములైన ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు అంతర్జాతీయ విషయాల పై చర్చలు జరుపుతారు. భారత విదేశాంగ మంత్రి కూడా ఆమెని వెళ్లి కలుస్తారు.
3. ఫిక్కీ, సిఐఐ మరియు అసోచం సంయుక్తం గా ఏర్పాటు చేసే బిజినెస్ మీటింగ్ లో ప్రెసిడెంట్ సిర్లెయాఫ్ ప్రసంగిస్తారు.
4. సెప్టెంబర్ 12, 2013 న ప్రెసిడెంట్ సిర్లెయాఫ్ కు 2013 సంవత్సరపు ఇందిరా గాంధీ ప్రైజ్ ఫర్ పీస్, డిసార్మామెంట్ అండ్ డెవలప్మెంట్ అందజేస్తారు. ఆఫ్రికా మరియు ప్రపంచం లోని మాహిళలందరికీ ఆదర్శంగ ఇంకా స్ఫూర్తి గా నిలిచినందుకు మరియు లైబీరియా లో శాంతి, ప్రజస్వామ్యం ఇంకా అభివృద్ధి తిరిగి రావటానికి కృషి చేసినందుకు ఈ ప్రైజ్ ఆమెకు ఇవ్వబడుతున్నది.

5. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేస్తున్న కార్యక్రమము లో ప్రెసిడెంట్ సిర్లెయాఫ్ ఆరవ బాబు జగ్జీవన్ రామ్ స్మారక లెక్చర్ ఇస్తారు.
6. భారత్ లైబీరియా ల మధ్య గల మైత్రిపూర్వక సంబంధాలను పెరుగుతున్న వాణిజ్య వొడంబడికలు మరింత దగ్గర చేస్తున్నాయి. లైబీరియా లోని గొప్ప సహజ వనరులు ఇంకా అక్కడ జరుగుతున్నా పారిశ్రామిక మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమము రెండు దేశాల మధ్య వ్యాపారము మరియు పెట్టుబడులకు మంచి అవకాశం ఇస్తుంది.
7. లైబీరియా లో భారత్ కు మంచి గౌరవం వున్నది. లైబీరియా లో జరిగిన యూఎన్ పీస్ కీపింగ్ ఆపరేషన్స్ లో భారత్ దేశ సైనికులు పాల్గొనుట, ముఖ్యంగా 125 స్త్రీ సభ్యుల సిఆర్పిఆర్ యూనిట్ మోహరింపు ని లైబీరియా ప్రజలు మరియు ప్రభుత్వం బాగా కొనియాడారు.
8. 2011 నోబెల్ పీస్ ప్రైజ్ తో సహ ఎన్నో ప్రముఖమైన అవార్డుల గ్రహీత ఐన ప్రెసిడెంట్ సిర్లెయాఫ్ ఆ ప్రాంతంలో ఎంతో గౌరవించబడుతున్న వ్యక్తి. శాంతి, ప్రజస్వామ్యం మరియు ప్రాంతీయ ఏకీకరణ కొరకు లైబీరియా ఆ ప్రాంతంలో చురుకైన పాత్ర వోషించుచున్నది. లైబీరియా రాష్ట్రపతి భారత్ పర్యటన భారత్-లైబీరియా ద్వైపాక్షిక సంబంధాలను మరింత పెంపొందిస్తుందని ఆశిస్తున్నారు.